క్లుప్తంగా

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

సిరికొండ: మండలంలో కొత్తగా పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని ఏవో వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పట్టా పుస్తకాలు పొంది దరఖాస్తు చేసుకోని వారు, ఈ ఏడాది పోడు పట్టాలు పొందిన వారు బీమాకు దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. దరఖాస్తు ఫారం, పట్టా పాసుపుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్సులతో రైతు వేదికల్లో ఏఈవోల వద్ద ఈ నెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలి



జక్రాన్‌పల్లి: గౌడ కులస్తులు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని గౌడ సంఘాల జేఏసీ చైర్మన్ అమరవేణి నర్సాగౌడ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని గౌడ సంఘ భవనంలో బుధవారం గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకుదెబ్బ) జిల్లా 4వ మహాసభలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని, మాట్లాడారు. గౌడ కులస్తులపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రూ.5వేల కోట్లు కేటాయించి కల్లు గీతవృత్తిని అభివృద్ధి చేయాలన్నారు. జిల్లా అధ్యక్షుడు కోటగిరి అరుణ్‌గౌడ్, నాయకులు జానగౌడ్, రమణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, శివలింగంగౌడ్, రమేష్‌గౌడ్, రాజ్‌గణేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

నులి పురుగు నివారణ మాత్రలు వేయించాలి

ఇందల్వాయి: 1–19 ఏళ్ల వయసున్న పిల్లలందరికీ అల్బెండజోల్(నులి పురుగు నివారణ) మాత్రలు వేయాలని ఇందల్వాయి పీహెచ్‌సీ వైద్యుడు సంతోష్‌కుమార్ సూచించారు. నేడు ఇందల్వాయిలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంపై బుధవారం ఆరోగ్య కేంద్రంలో ఆయన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాలు, ఆరోగ్య సిబ్బందికి మాత్రలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

ఎండీఎం కార్మికుల సమ్మె వాయిదా



ఖలీల్‌వాడి/నిజామాబాద్‌అర్బన్: మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె తాత్కాలిక వాయిదా వేస్తున్నట్లు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి ఓమయ్య, ఎండీఎం కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షురాలు సాయమ్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కేర్ డిగ్రీ కళాశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందించడంతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. యూనియన్ నాయకులు గంగాధర్, సాయిలత, ఉమా, లక్ష్మి, లలిత, ప్రమీల, మనోహర్, రామచందర్ జిల్లాలోని మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

సమాజ సేవలో ముందుకెళ్లాలి



నిజామాబాద్ సిటీ: రోటరీ జేమ్స్ క్లబ్ రోటరీ ఇంటర్నేషనల్ సూచించే సమాజ సేవా కార్యక్రమాలతో ముందుకెళ్ళాలని రోటరీ 3150 సహాయ గవర్నర్ శ్రీనివాస్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో బుధవారం రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ అధ్యక్షుడు విజయ్‌కాంత్‌రావు అధ్యక్షతన క్లబ్ అసెంబ్లీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. రోటరీ జేమ్స్ సేవలు ఎంతో బాగున్నాయన్నారు. అనంతరం న్యాయవాదుల దినోత్సవం సందర్భంగా క్లబ్ మెంబర్ అయిన న్యాయవాది వెంకటరమణగౌడ్‌ను సభ్యులు సన్మానించారు. క్లబ్ ప్రతినిధులు, సభ్యులున్నారు.

మురికి కాలువలో పడి ఒకరి మృతి

ఖలీల్‌వాడి: నగరంలోని మూడో టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆదర్శ్‌నగర్‌కు చెందిన చల్లగరిగ కృష్ణ(40) మురికి కాలువలో పడి మృతి చెందినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణ మేస్త్రీ పనిచేస్తూ జీవిస్తున్నాడు. గతకొంత కాలంగా తాగుడుకు బానిసైనట్లు తెలిపారు. మంగళవారం రాత్రి మద్యం సేవించి కాలనీలోని శివాలయం వద్ద గల డ్రెయినేజీలో పడి మృతి చెందాడు. మృతుడి సోదరుడు ప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

తెగిన మాధవనగర్ రోడ్డు

- నిలిచిన వాహనాల రాకపోకలు
- ఇబ్బందుల్లో నగరవాసులు



రోడ్డు తెగిపోవడంతో వెనక్కి వెళ్తున్న వాహనదారులు



మాధవనగర్ రైల్వేగేట్ వద్ద కొట్టుకుపోయిన రోడ్డు



రైల్వే బ్రిడ్జి కింద చేరిన వర్షపు నీరు

నిజామాబాద్ సిటీ: నగర శివారులోని మాధవ్‌నగర్ రైల్వేగేట్ వద్ద రోడ్డు తెగిపోయింది. నిజామాబాద్ నగరంలో గత మూడు రోజులుగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. దీంతో నగరంతోపాటు, శివారు ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఈక్రమంలో మాధవనగర్ రైల్వేగేట్ సమీపంలోని రోడ్డు తెగిపోయింది. ఇక్కడ నిజాం సాగర్ సబ్‌కెనాల్ ద్వారా నీళ్లు వెళ్లేందుకు ఓ కెనాల్ ఉండగా, ఆర్‌వోబీ పనుల కారణంగా వాటర్‌ను తాత్కాలికంగా ఒక పైపు వేసి మళ్లించారు. దీంతో వర్షాలకు నీటి ప్రవాహం ఎక్కువై, మట్టి కొట్టుకుపోయి రోడ్డు తెగిపోయింది. అంతకుముందే రెండు వరుసల పైపులు వేసి ఉంటే రోడ్డు కొట్టుకుపోయేది కాదని స్థానికులు పేర్కొన్నారు. రోడ్డు తెగిపోయిందన్న విషయం తెలియక వాహనదారులు ఇక్కడి దాక వచ్చి ఇబ్బందులపాలయ్యారు. దారి మళ్లించే సిబ్బంది ఎవరూ లేకపోవటంతో కొందరు వాహనదారులు అదే నీటి ప్రవాహంలో నుంచి వెళ్లారు.

ఆర్‌యూబీ ఉన్న నిరూపయోగమే..

మాధవనగర్ గ్రామం చిలుకలమ్మ ఆలయం ముందునుంచి రైల్వే అండర్ బ్రిడ్జి ఉంది. కానీ ఆర్‌యూబీ కింద ఓ కారు మునిగిపోయేంత నీళ్లు నిలిచి ఉండటంతో ఈ మార్గం కూడా మూసుకుపోయింది. అధికారులు తక్షణమే కొట్టుకుపోయిన రోడ్డును బాగుచేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై కాంట్రాక్టర్ రాజును సంప్రదిస్తే రెండురోజులలో రెండు వరుసలలో పైపులు వేసి దానిపై రోడ్డు వేస్తామన్నారు.

ముందు జాగ్రత్తలు పాటించలేదు..



మాధవనగర్ వద్ద నిజాంసాగర్ సబ్‌కెనాల్‌పై బ్రిడ్జి పనులు జరుగుతున్నాయి. దీంతో తాత్కాలికంగా ఒకపైప్‌ను వేసి దానిపై మట్టివేసి రోడ్డు వేశారు. ఒకటే పైపు వేయటంతో నీటి ప్రవాహానికి ఆ పైపు, రోడ్డు కొట్టుకుపోయింది. రెండు వరుసల పైపులు వేసి ఉంటే రోడ్డు తెగిపోయేది కాదు. అధికారులు ముందస్తుగా ఆలోచించకపోవటంతో దుస్థితి నెలకొంది.

–శివరామకృష్ణ, మాధవనగర్



జలకళను సంతరించుకున్న సిరికొండలోని బొడ్డుమామిడి చెరువు



పడకల్‌లో ప్రధాన రోడ్డుపై నిలిచిన నీరు

జక్రాన్‌పల్లి/సిరికొండ: నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో గత మూడురోజులుగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. సిరికొండ మండలంలో 53.4 మి.మీ వర్షపాతం నమోదైంది. వర్షానికి వాగులు ఒర్రెలు పారుతున్నాయి. చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. కప్పలవాగు చెక్‌డ్యాంల వద్ద పరవళ్లు తొక్కుతోంది. జక్రాన్‌పల్లి మండలంలోని పడకల్‌లో రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. అందులో భాగంగా కాంట్రాక్టర్ రోడ్డుపై గ్రావెల్ పోసి చదును చేశారు. కానీ వర్షాలకు రోడ్డంతా బురదమయంగా మారింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

‘వచ్చే ఎన్నికల్లో బీజేపీదే విజయం’

సుభాష్‌నగర్: రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో విజయం బీజేపీదేనని పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలో సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నగర పురప్రముఖులు, కుల సంఘాల నాయకులను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా గుజరాతీ సమాజ్ అధ్యక్షుడు శాంతి లాల్‌కు ప్రధాని మోదీ 9ఏళ్ల సుపరిపాలనపై రూపొందించిన బుక్‌లెట్‌ను అందజేశారు. అనంతరం ధన్‌పాల్ మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా దేశంలో బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుచేస్తుందని తెలిపారు. ఎంపీ అర్వింద్‌పై మంత్రి ప్రశాంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. అర్వింద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు. ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని స్పష్టంచేశారు. నాయకులు పంచరెడ్డి శ్రీధర్, బూర్గుల వినోద్, అంతరెడ్డి హరీష్‌రెడ్డి, శివనూరి భాస్కర్, కుమార్, కార్యకర్తలు పాల్గొన్నారు.



బుక్‌లెట్‌ను అందజేస్తున్న ధన్‌పాల్

ఎన్నికల సంఘం నిబంధనలపై అవగాహన



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలకేంద్రంలోని రైతువేదికలో బుధవారం బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్ఓ), సూపర్‌వైజర్లకు ఓటర్ జాబితా, ఎన్నికల సంఘం నిబంధనలపై మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్ శిక్షణనిచ్చారు. ఎన్నికల విధులు, తదితర అంశాలపై వివరించారు. తహసీల్దార్ లత, డీటీ మునీరుద్దీన్, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి



సిరికొండ: వచ్చే నెల రెండో వారంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే మాదిగ విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పిప్పెర సంజీవ్ తెలిపారు. మండలంలోని గడ్కోల్ గ్రామంలో బుధవారం ఎమ్మార్పీఎస్ గ్రామ సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్రజలు భారీగా తరలిరావాలన్నారు. రాజేందర్, మండల కన్వీనర్ దీపక్, సుమన్, గణేష్, పోచయ్య, సుమన్, సురేష్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె





ధర్పల్లిలో వినతిపత్రాన్ని అందజేస్తున్న కార్మికులు.. జక్రాన్‌పల్లిలో సమ్మెకు మద్దతు తెలుపుతున్న సర్పంచులు

ధర్పల్లి: మండలకేంద్రంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్మికులు వర్షంలోనూ సమ్మెను కొనసాగించారు. ఈసందర్భంగా మండలం పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు బుధవారం పడకల్, మునిపల్లి, జక్రాన్‌పల్లి, అర్గుల్, నారాయణ్‌పేట్ గ్రామాల సర్పంచ్‌లు పుప్పాల శ్రీనివాస్, సాయరెడ్డి, చంద్రకళా బాల్‌కిషన్, గోర్త పద్మ, రబ్బ వెంకట్‌లు మద్దతు తెలిపారు. ఎంపీటీసీ గడ్డం గంగారెడ్డి, నాయకులు ప్రసాద్, మంగ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

పల్లెవెలుగు బస్‌పాస్ పరిధి పెంచాలి

ఖలీల్‌వాడి: నగరంలో పల్లెవెలుగు బస్సు పాసులను 5కిలోమీటర్ల నుంచి 10కిలోమీటర్ల పరిధి వరకు పెంచాలని జిల్లా అభివృద్ధి సమితి సభ్యులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు బుధవారం నిజామాబాద్ ఆర్ఎంకు వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 10 కిలోమీటర్ల పరిధి వరకు ఉండటంతో బస్సుపాస్‌లను 10కిలోమీటర్ల వరకు పెంచాలన్నారు. నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కోకన్వీనర్ పాపయ్య, మధు ఉన్నారు.

21న జిల్లా వ్యాయామ టీచర్ల సమావేశం

నిజామాబాద్‌అర్బన్: జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21న వ్యాయమ ఉపాధ్యాయుల సమావేశం ఉంటుందని డీఈవో దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా టీఎన్జీవో భవన్‌లో ఉదయం 9:30 గంటలకు సమావేశం ఉంటుందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు సమావేశంలో పాల్గొనాలని తెలిపారు.

దిగబడిన ప్రైవేటు పాఠశాల బస్సు

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామ శివారులో ఓ ప్రైవేటు పాఠశాల బస్సు దిగబడిపోయింది. పడకల్ గ్రామ సమీపంలో రోడ్డుపై గొర్లు అడ్డు రావడంతో కుడివైపు నుంచి దాటుతున్నాడు. ఈ క్రమంలో బస్సు దిగబడిపోయింది. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి వెంటనే విద్యార్థులను కిందకి దించేశాడు. మరో బస్సు వచ్చి విద్యార్థులకు పాఠశాలకు తీసుకువెళ్లారు. అనంతరం జేసీబీ సహాయంతో బస్సును బయటకు తీశారు.

నిజామాబాద్ ఆర్డీవోకు పోస్టింగ్

సుభాష్‌నగర్: నిజామాబాద్ ఆర్డీవో రవికి సికింద్రాబాద్ ఆర్డీవోగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. రవిని రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో రిపోర్టు చేయాలని రెండు రోజుల కిందట ఆదేశాలు వచ్చిన విషయం తెలిసిందే. తాజా ఉత్తర్వుల్లో ఆయనకు సికింద్రాబాద్ ఆర్‌డీవోగా బదిలీ చేశారు. నిజామాబాద్ ఆర్‌డీవోగా రాజేంద్రకుమార్‌ను నియమించిన విషయం తెలిసిందే.

రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ డ్రైవర్‌కు గాయాలు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని జోన్-2లో మున్సిపల్ ట్రాక్టర్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న రాజేందర్ బుధవారం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. ట్రాక్టర్‌లో చెత్త ఎత్తుతున్న సమయంలో అతడిని ఓ బైక్ వచ్చి ఢీకొట్టింది. గాయపడ్డ అతడిని తోటి కార్మికులు జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

లింగ వివక్షపై అపోహలను తొలగించాలి



నిజామాబాద్ సిటీ: లింగ వివక్షపై ప్రజల్లో ఉన్న అపోహను తొలగించాలని, ఆడవారిని సంరక్షించడంలో ఒక చైతన్యం, విప్లవం రావాలని నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ అన్నారు. జీజీహెచ్‌లో బుధవారం ‘లింగ సమానత్వం’పై సీఈహెచ్‌ఏటీ సంస్థ ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రతిమరాజ్ మాట్లాడుతూ.. ప్రతి రంగంలో అన్నిరకాల పనులు పురుషులతో సమానంగా స్త్రీలు చేయగలరన్నారు. అలాగే పలు అంశాలపై చర్చించారు. సీఈహెచ్‌ఏటీ ప్రతినిధులు అజింక్య, ప్రతీక్ష ప్రియదర్శి, నీలిమాసింగ్, ఓబీజీవై అసోసియేట్ ప్రొఫెసర్లు అనుపమ, సుధ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలు సుభిక్షం

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్



ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: సీఎం కేసీఆర్ పాలనలో రైతులు, అన్ని వర్గాలు ఎంతో సుభిక్షంగా ఉన్నాయని ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రైతుల సంక్షేమం కోసం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు ఇతర రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టలేదన్నారు. రైతులు, సబ్బండవర్గాలు సుభిక్షంగా, సంతోషంగా ఉండటాన్ని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. రైతులను మభ్యపెట్టేందుకు రేవంత్ రోజుకో వేషం.. పూటకో మాట మాట్లాడుతూ జోకర్‌లా ప్రవర్తిస్తున్నాడని ఏద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఓసారి రైతుల దుస్థితి చూసి మాట్లాడాలని రేవంత్ రెడ్డి కి బాజిరెడ్డి హితవు పలికారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ కేసీఆర్ సర్కార్ రావడం ఖాయమన్నారు. రైతులు అదే కోరుకుంటున్నారని ఆయన పేర్కన్నారు.

చెరువును తలపిస్తున్న బడి ప్రాంగణం





గూపన్‌పల్లి ప్రభుత్వ బడి ఆవరణలో నిలిచిన వర్షపు నీరు.. నీటిలో నుంచి వస్తున్న విద్యార్థులు

నిజామాబాద్ జిల్లాలోని గూపన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు భారీగా నిలిచింది. దీంతో స్కూలులోకి వెళ్లాలంటే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో పాఠశాలకు విద్యార్థులను పంపించడానికి తల్లిదండ్రులు జంకుతున్నారు. మరో పక్క మధ్యాహ్న భోజనం పాత్రలను కూడా వరదనీటిలోనే చిన్నారులతో మోయిస్తున్న దృశ్యాలు బుధవారం సాక్షి కెమెరాకు చిక్కాయి.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



నీటిలో నుంచే భోజనం పాత్రలను తీసుకెళ్తున్న విద్యార్థులు

నిరుద్యోగులను మభ్యపెట్టడానికే జాబ్‌మేళా

నిజామాబాద్‌అర్బన్: నిరుద్యోగులను మభ్యపెట్టడానికే ఐటీ హబ్ పేరుతో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా జాబ్‌మేళా నిర్వహిస్తున్నారని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్ విమర్శించారు. నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగులకు రూ.3016 నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి మోసం చేసిందన్నారు. ప్రస్తుతం నిర్వహించే జాబ్ మేళాలో ఉద్యోగం పొందిన నిరుద్యోగులు కేవలం ఎన్నికలు అయిపోయే వరకే ఉద్యోగంలో ఉంటారని తర్వాత ఆయా కంపెనీలు చేతులెత్తేస్తాయని పేర్కొన్నారు. నాయకులు అష్రాఫ్, నిఖిల్ రెడ్డి, రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వేణురాజ్

నటేశ్వరశర్మకు దాశరథి పురస్కారం

నిజామాబాద్ సిటీ: డాక్టర్ అయాచితం నటేశ్వర శర్మకు 2023 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం దాశరథి సాహిత్య పురస్కారానికి ఎంపిక చేసిందని హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. అవార్డు ప్రకటించిన ప్రభుత్వానికి సంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెలా 22న దాశరథి జయంతి సందర్భంగా ఆయన పురస్కారం అందుకోనున్నారని తెలిపారు. నటేశ్వర శర్మకు అవార్డు రావడం పట్ల నిజామాబాద్ జిల్లా సాహితివేత్తలు అభినందించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,200	వెండి (కిలో)	78,000
22 క్యారెట్స్	56,425		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సుడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	గాజరుగడ్డ	35	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	90	120
బీరకాయ	50	70	దోసకాయ	20	40
దొండకాయ	10	20	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	80	110	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	10	20	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	80			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బేబి-2023 (తెలుగు) - 10.30, 4.20, 7.30, 10.30 సామజవరగమన - 1.40
స్క్రీన్-2	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)- 10.25 బేబి-2023(తెలుగు)-1.30 సామజవరగమన - 4.35,7.40 రంగబలి (తెలుగు) - 10.30
స్క్రీన్-3	మహావీరుడు - 10.20,4.30 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-1.25 7.30,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బేబి(తెలుగు)- 6.10 9.45 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-2.40
స్క్రీన్-2	మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) - 11.55, 7.00, 10.30 బేబి(తెలుగు) - 3.25
స్క్రీన్-3	మహావీరుడు(తెలుగు)-10.05, 6.55 ఇన్సిడియోస్(ఇంగ్లీష్)-1.30 రంగబలి(తెలుగు)-4.00 నాయకుడు(తెలుగు)-10.20
స్క్రీన్-4	బోగాన్ (తెలుగు) - 10.05 సామజవరగమన(తెలుగు)-1.05 నాయకుడు(తెలుగు)-4.05 రంగబలి(తెలుగు)- 6.20 భారతీయ ది(తెలుగు)-10.15
దేవి	మహావీరుడు(తెలుగు)
నటరాజ్	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)
లలితామహల్	నాయకుడు(తెలుగు)
విజయ్	బేబి